TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**22.02.2014**

**హైద్రాబాద్**

# టిఆర్‌సి చర్చ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **08.03.2014,** శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **"నూతన తెలంగాణ రాష్ట్రంలో మహిళల పాత్ర-హక్కులు"**అనే అంశంపై 112వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చా కార్యక్రమంలో శ్రీమతి ఎమ్. రత్నమాల, వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రజా ఫ్రంట్, శ్రీమతి దేవకీ దేవి, 1969 తెలంగాణ యాక్టివిస్ట్, శ్రీమతి అల్లం పద్మ, ప్రెసిడెంట్, తెలంగాణ అమ్మల సంఘం, శ్రీమతి బి. రేచల్, వైస్ ప్రెసిడెంట్, టిఎన్‌జివొ సెంట్రల్ యూనియన్, శ్రీ సోగ్రాబేగం, స్పోక్స్ పర్సన్, తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్, శ్రీమతి జ్యోతికిరణ్, అడ్వకేట్, శ్రీమతి బాల లక్ష్మి శ్రీనివాస్, స్టూడెంట్ లీడర్, ఒయు జాక్, డా।। ఎస్. సులోచన, వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర సమితి, శ్రీమతి టి. గిరిజ, టీచర్...వక్తలుగా పాల్గొన్నారు.

అనేక పోరాటాల తర్వాత, ఎన్నో త్యాగాల పునాదులపైన ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మొదటి మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. శ్రామిక మహిళా పోరాటాలకు స్ఫూర్తిగా 12 గంటల నుంచి 8 పని గంటలను సాధించుకోవడంలో ముందుండి నిలబడి పోరాడారు. ఈరోజు మళీఓళ సామ్రాజ్యవాద వ్యాపార కంపెనీలు ఆ పని గంటలను ఈరోజు పెంచి, మహిళా దినోత్సవాలకు స్పాన్సర్ చేయడం ఒక దుర్మార్గమైన విషయం. దీన్ని మనం వ్యతిరేకించాలి. కార్పొరేటు శక్తులు ఈరోజు ప్రపంచ సహజ వనరులను మాత్రమే సరుకులుగా మార్చడంలేదు. మొత్తంగా రాజకీయాలు, పోరాటాలు, విజయాలు, చివరకు స్త్రీలను వ్యాపార ప్రకటనలకు ఒక సరుకులుగా మార్చేస్తున్నారు. దీన్ని వ్యతిరేకించాలి. ఈరోజు ప్రతి రోజు మహిళలపై దాడులను చూస్తూనే ఉన్నాంఈ సమాజంలో మానవీయ విలువలు అంతరిస్తున్నాయి. కాబట్టి మహిళలు వీటిని పరిష్కరించడంలొ ప్రధాన పాత్ర వహిమచాలి. తెలంగాణ రాష్ట్రం కోసం, భూమి, భుక్తి, విముక్తి కోసం చాకలి ఐలమ్మ నుంచి 1943లో ఆంధ్రమహిళా సభ ఏర్పడి సాయుధ పోరాటం నిర్వహించడంలోను, ఆరుట్ల కమలాదేవి లాంటి వారు చేసిన పోరాటాలు, ఉస్మానియా విశ్వ విద్యాలయాల్లో విద్యార్థినిలు చేసిన పోరాటాలు అనేకం. తెలంగాణ మలిదశ ఉద్యమంలో జరిగిన బలిదానాలలో కూడా స్త్రీలు ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా హాస్టల్‌కి వెళ్ళి విద్యార్థులపై దాడిచేస్తుంటే ఉమెన్స్ హాస్టల్ లోని విద్యార్థినులు 300కు పైగా బయటకు వచ్చి దురహంకార సీమాంధ్ర పోలీసుల కబంధ హస్తాల నుంచి కాపాడుకున్నారు. పరకాల ప్రభాకర్ ఢిల్లీలో పెట్టిన సమావేశాన్ని అడ్డుకున్నది మహిళలే. వైసిపి పార్టీ ఓదార్పు యాత్ర పేరుమీద చేసిన దండయాత్రలో, గొంతెత్తిన రహీమున్నీసా, రాయన్న గూడెంలో నాంచల వలయాలను ఛేదించి ముఖ్యమంత్రిని నిలదీసిన "ఆ నలుగురు విద్యార్థినులు"......ఈవిధంగా అనేక సందర్భాలలో మహిళలు పాల్గొన్నారు. ఉస్మానియా విద్యార్థులను బంధించినప్పుడు ఆ బిడ్డలకు అన్నం పెట్టి, అక్కున చేర్చుకున్న అమ్మలు ఎందరో ఉన్నారు. ఈరోజు ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ పునః నిర్మాణం, నవ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించాలి అని పేర్కొన్నారు.

స్త్రీలు ఈరోజు ఉద్యమాల్లో ఉండాలంటే కుటుంబాలలోని సభ్యుల సహకారం అవసరం. వాళ్ళకు అన్నీ సమకూర్చి వస్తేనే ఒప్పుకునేవాళ్ళు ఎంతోమంది ఉన్నారు. బయట సమాజంలోకి అడుగు పెట్టాలంటె ఎన్నో ఆంక్షలు, ఎన్నో ఇబ్బందులు. వీటన్నింటినీ ఎదుర్కొని వచ్చినా ఒప్పుకునేవారి శాతం చాలా తక్కువ. ప్రధాన పాత్రలో ఉంచడానికి సహకరించే పురుషులు అతి తక్కువ. అయినా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అనేకమంది మహిళలను ఉద్యమంలో ప్రధాన భాగస్వాములను చేసింది. మహిళా సాధికారత కోసం ప్రభుత్వ పథకాలు ఆశించిన ఫలితాలు సాధించడంలేదు. కాబట్టి రేపటి తెలంగాణలో స్త్రీలకు ఆస్తిహక్కు(ఆచరణలో) ఉండాలి. బాలికలు ఉచిత విద్య వంటి విషయాల్లోను, పురుషులతో సమానంగా వేతనాలు

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

ఇవ్వాలనే డిమాండ్ 1976లో సమాన వేతన చట్టం తర్వాత కూడా కొన్నిచోట్ల మాత్రమే అమలవుతున్నాయి. కాబట్టి ఈ సమాజంలో ఇంకా మానవీయ విలువలు మిగిలి ఉన్న తెలంగాణ ప్రాంతంలో పితృస్వామ్య భావజాలాన్ని తొలగించుకోవాలి. గృహ హింస చట్టన్ని తీసుకుని వచ్చారు కానీ ఎన్ని చట్టాలు వచ్చినా అవి అమలు కావడంలేదు. కాబట్టి రేపటి తెలంగాణలో వివక్షలేని గొప్ప సమాజాన్ని నిర్మించుకోవాలి. మహిళలకు రాజ్యాధికారం కావాలి. చట్ట సభలలో మహిళలకు అవకాశం ఇవ్వాలి. దీనికి అన్ని పార్టీలు సహకరించాలి అని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ ఎమ్. వేదకుమార్, ప్రజా యుద్ధనౌక శ్రీ గద్దర్, సూరేపల్లి సుజాత, సంధ్య, పుష్ప, టి.ప్రభాకర్, విద్యావతి, నలమాస కృష్ణ, తోటపల్లి జగన్మోహన్‌రావు, శ్రీనివాస్, మల్లిక్ .....మొ॥ వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**కో–ఆర్డినేటర్, టిఆర్సి**